అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఏప్రిల్ 18 : గ్రేటర్‌లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం వరద ముంపు నివారణ కోసం పోతన నగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు, అజరా దవాఖాన సమీపంలో కల్వర్టు పనులు, అలంకార్ జంక్షన్, నయీంనగర్ బ్రిడ్జి తొలగింపు, ప్రెసిడెన్సీ స్కూల్ వరకు నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నయీంనగర్ నాలా వద్ద పైప్‌లైన్ షిఫ్టింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రాజాజీ నగర్ పాత కల్వర్టు స్థానంలో కొత్తగా నిర్మించిన కల్వర్టును ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వడ్డేపల్లి చెరువు సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. ఫాతిమా జంక్షన్ సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, ఈఈలు రాజయ్య, సంజయ్‌కుమార్, టీపీ ఎస్ బషీర్, ఏఈలు హరికుమార్, విజయలక్ష్మి, స్మార్ట్‌సిటీ ప్రతినిధి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న గ్రేటర్ కమిషనర్

వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలి..

ఆస్తి పన్నుల వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలని కమిషనర్ అన్నారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించిన వారికి 5 శాతం రాయితీ అవకాశం ఉన్న విషయాన్ని ప్రజలల్లోకి తీసుకుపోవాలన్నారు. గత ఏడాది రూ.17 కోట్లు వసూలు చేయగా, ఈ ఏడాది రూ. 20 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. లక్ష్యాలను చేరుకోని రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ఏప్రిల్ 30 తర్వాత షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరు అవుతున్న బిల్ కలెక్టర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు. అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, డిప్యూటి కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, ఆర్వోలు సుదర్శన్, యూసుఫొద్దీన్, షహజాదీ బేగం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు

అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

హనుమకొండ, ఏప్రిల్ 18 : జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై నిఘా ఉంచాలన్నారు. మార్చి నెలలో గంజాయి 72 కిలోలను స్వాధీనం చేసుకొని, నాలుగు కేసులను నమోదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీసీపీ ఎంఎ బారి, డీఈవో అబ్దుల్ హై, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోపాల్ పాల్గొన్నారు.

ఎర్రబెల్లిని సన్మానిస్తున్న నిర్వాహకులు

ఆంజనేయస్వామికి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూజలు

పర్వతగిరి, ఏప్రిల్ 18: మండలంలోని ఏబీతండా శివారు ఉట్టితండాలో గురువారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సం జరిగింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దయాకర్‌రావును నిర్వాహకులు సత్కరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఎర్రబెల్లి కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కల్లెడ పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌కుమార్, నాయకులు గటిక మహేశ్, చిన్నపాక శ్రీనివాస్, ప్రమీలా గోపి, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

కాజీపేట, ఏప్రిల్ 18 : మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి జడ్జి రెండు రోజుల జైలు విధించారు. ట్రాఫిక్ సీఐ నాగబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట ట్రాఫిక్ పీఎస్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరిని పట్టుకున్నారు. కోర్టు కానిస్టేబుల్ కుమార్ వీరిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ విద్యాసాగర్ రావు ముందు హాజరుపర్చగా, ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు. గుండా నాగరాజు, వేల్పుల సతీశ్‌ను మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించామన్నారు.

హనుమకొండలో..

సుబేదారి : హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 23మందికి రూ.27,900 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ షూకూర్ ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఇద్దరికి రూ.1600 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

కూలీల ఆటో బోల్తా..

ఆరుగురికి తీవ్రగాయాలు ● కడారిగూడెం వద్ద ఘటన

వర్ధన్నపేట, ఏప్రిల్ 18: ఆటో బోల్తా పడి ఆరుగురు కూలీలు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలో జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. గురువారం ఉదయం కడారిగూడేనికి ఆటోలో వ్యవసాయ కూలీలను తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఆటో కట్ర్యాల-కడారిగూడెం గ్రామాల మధ్య రహదారిపై బోల్తా పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న డీసీతండా పరిధిలోని తాళ్లకుంట తండాకు చెందిన 12 మంది రహదారి పక్కన పడిపోయారు. అందులో ఆరుగురికి తీవ్ర గాయాలు, మరో నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 18: నర్సరీల్లో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని డీపీవో కటకం కల్పన సూచించారు. నందిగామలోని నర్సరీతోపాటు డంపింగ్ యార్డును గురువారం ఆమె పరిశీలించారు. అనంతరం జీపీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున నర్సరీల్లోని మొక్కలకు రెండు రోజులకోసారి నీరు అందించాలని సూచించారు. అలాగే, డంపింగ్ యార్డు, తాగునీటి వసతిపై సమీక్షించారు. ఎంపీవో కూచన ప్రకాశ్, కార్యదర్శులు రామారావు, వద్ది రాజు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన సదస్సు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 18 : హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి దవాఖాన(జీఎంహెచ్) ఆవరణలో వడదెబ్బపై 108 సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండబోతున్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈఎంఈ లక్ష్మణ్, ములుగు డివిజన్ ఈఎంఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రూ. 4.65 లక్షల నగదు పట్టివేత

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 18: వరంగల్ ఏసీపీ బి.నందిరానాయక్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. పోచమ్మమైదాన్‌లో వరంగల్ చెందిన బండారి మణికంఠ వద్ద రూ. 2,08,000, షేక్ జివాద్ వద్ద రూ. 84,000, నద్దునూరి రవి వద్ద రూ. 63,000, తుపాకుల శ్రీకాంత్ వద్ద రూ. 56,000, సార భాస్కర్ వద్ద రూ. 54,000 చొప్పున రూ. 4,65,000ను స్వాధీనం చేసుకున్నట్లు మట్టెవాడ పోలీసులు తెలిపారు.

అరూరి వందల ఎకరాలు ఆక్రమించాడు..

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- సమావేశానికి మంత్రి సురేఖ, రేవూరి డుమ్మా

న్యూశాయంపేట, ఏప్రిల్ 18 : అరూరి రమేశ్ పేదలకు చెందిన వందల ఎకరాల భూములు ఆక్రమించాడని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. గురువారం హంటర్ రోడ్‌లోని డీ కన్వెన్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరూరి రమేశ్ రాజకీయాలను అడ్డం పెట్టుకొని భూ అక్రమాలు చేశాడని ఆరోపించారు. కులాల మధ్య బీజేపీ చిచ్చు పెడుతున్నదని, దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు చేయిస్తున్నదని మండిపడ్డారు. అరూరి రమేశ్ ఒక గుంట నక్క, ఇంకో 30 సంవత్సరాల వరకు లేవకుండా దెబ్బ కొట్టాలని ఎంపీ అభ్యర్థి కడియం కావ్య మండిపడ్డారు. వర్ధన్నపేట ప్రజలు వెళ్లగొట్టినా అరూరి రమేశ్ లాంటి వ్యక్తి మనకు అవసరమా ? అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ప్రశ్నించారు.

ఖాళీగా ఉన్న మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి కుర్చీలు

మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి గైర్హాజరు..

సన్నాహక సమావేశానికి మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి రేవూరి ప్రకాశ్‌రెడ్డి గైర్హాజరయ్యారు. వేదికపైన వారి కేటాయించిన కుర్చీలు సమావేశం ముగిసేవరకు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు పాల్గొన్నారు.

కడియం శ్రీహరి తెలంగాణ వ్యతిరేకి..

- ఆయన లాంటి స్వార్థపరుడు ఉమ్మడి జిల్లాలోనే లేడు
- బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు

విలేకరులతో మాట్లాడుతున్న ఎం ధర్మారావు

వరంగల్, ఏప్రిల్ 18 : కడియం శ్రీహరి తెలంగాణ వ్యతిరేకి అని, ఉద్యమ కాలంలో ఎంతో మందిపై కేసులు పెట్టించిన ఘనత ఆయనదని బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు విమర్శించారు. గురువారం హంటర్ రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కడియం స్వార్థపరుడని, ఆయన లాంటి నాయకులు ఉమ్మడి జిల్లాలోనే లేరని ఆరోపించారు. కడియం తిన్నింటి వాసాలు లెక్కపెట్టే రకమని ఎద్దేవా చేశారు. తన కూతురు కోసం పార్టీ మారాడని ఆయన విమర్శించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవేషన్ స్పోకెన్ ప్రారంభం

కాశీబుగ్గ, ఏప్రిల్ 18: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గురువారం అగ్రిహబ్ రూరల్ ఇన్నోవేషన్ స్పోకెన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఆర్ డాక్టర్ రావుల ఉమారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ రైతులు, ఎఫ్‌పీవోలు, మహిళా వ్యవస్థాపకులు, చిన్నతరహా సంస్థలు, వ్యవసాయేతర అనుబంధ రంగాలకు చెందిన వారందరికీ వ్యాపారభివృద్ధి చెందడానికి కావాల్సిన అవగాహన కల్పించి, సంపూర్ణ మద్దతు అందించి ముందుకు తీసుకెళ్తామన్నారు.

మద్యం పట్టివేత

వర్ధన్నపేట, ఏప్రిల్ 18: అనుమతులు లేకుండా మద్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని గురువారం ఇల్లంద సమీపంలో జాతీయ రహదారిపై మార్కెట్ యార్డు వద్ద పోలీసులు పట్టుకున్నారు. వాహన తనిఖీలు చేస్తుండగా బొలేరో వాహనంలో మద్యం కాటన్లు ఉన్నట్లు గుర్తించారు. ఎనిమిది కాటన్ల బీర్లు, వాహనం, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. రాయపర్తి మండలం మైలారం నుంచి పర్వతగిరి మండలంలోని గోపనపల్లికి ఈ మద్యాన్ని తరలిస్తున్నట్లు నిర్ధారించినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

మక్కజొన్న పంట దగ్ధం

నర్సంపేట రూరల్, ఏప్రిల్18: ప్రమాదవశాత్తు రెండెకరాల మక్కజొన్న పంట దగ్ధమైన ఘటన రాజపల్లిలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన నామాల పరమేశ్వర్ మహేశ్వరం శివారులో కంకుల కుప్పపై గాలులకు నిప్పురవ్వలు పడి కాలిపోయాయి. రూ. 2 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు పరమేశ్వర్ తెలిపాడు.

ప్రజాప్రయోజనాల కోసమే పరిశోధనలు : కేయూ వీసీ రమేశ్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 18 : ప్రజాప్రయోజనాల కోసమే పరిశోధనల ఫలితాలని కేయూ వీసీ తాటికొండ రమేశ్ అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ కాలేజీ సెమినార్ హాల్‌లో వారం రోజుల కార్యశాల పరిశోధనలపై సమావేశం నిర్వహించారు. డీన్ వరలక్ష్మి, పాఠ్యప్రణాళిక అధ్యక్షుడు రాజేందర్, పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

దామెర, ఏప్రిల్ 18 : మండలంలోని ఊరుగొండ ఎంపీపీఎస్ విద్యార్థులకు ఒక్కొక్కరికి వరంగల్‌కు చెందిన రైస్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గురువారం 25కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందజేశారు. సంస్థ ప్రతినిధులు పుల్ల కోనికాంత్, రిత్విక్‌రాజ్ మాట్లాడుతూ.. పేద పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అందరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పోరిక రమాదేవి, పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు చల్లా రాజిరెడ్డి, సంస్థ ప్రతినిధులు రత్నరాజు, గ్లోరీ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలి

గీసుగొండ, ఏప్రిల్ 18 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయచందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ వస్తే దేశంలో అరాచకాలు మొదలవుతాయన్నారు. మండలాధ్యక్షుడు విక్రం, నాయకులు ప్రసాద్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

రహదారిపై గ్రామస్తుల రాస్తారోకో

వర్ధన్నపేట, ఏప్రిల్ 18: జాతీయ రహదారిపై నుంచి నిత్యం పదుల సంఖ్యలో బూడిద లోడ్‌తో లారీలు వెళ్తుండడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇల్లంద గ్రామస్తులు గురువారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వరంగల్ నుంచి ఖమ్మం వైపు జాతీయ రహదారిపై నిత్యం టిప్పర్ల ద్వారా బూడిదను తరలిస్తున్నారు. స్పీడ్ బ్రేకర్లు, మలుపుల వద్ద రహదారిపై బూడిద పడుతున్నది. దీంతో రహదారిపై నుంచి వెళ్తున్న వాహనదారుల కళ్లలో బూడిద పడి ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఇల్లందలోని టీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీల నేతలు గ్రామస్తులతో కలిసి బూడిదను తరలించే వాహనాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని రాస్తారోకో విరమింపజేశారు. సాయంత్రం ఎస్సై వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బూడిద లోడ్‌తో వెళ్తున్న పది లారీలను పట్టుకున్నారు.


ఇల్లందలో రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

సభాస్థలి పరిశీలన

మడికొండ, ఏప్రిల్ 18: ఈ నెల 24న సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ జిల్లా పర్యటన నేపథ్యంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మడికొండలోని బస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న బహిరంగ సభా స్థలాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కింగ్, హెలీప్యాడ్, బారికేడ్స్ ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు.

నియామకం

చెన్నారావుపేట, ఏప్రిల్ 18: తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పరపల్లికి చెందిన బొమ్మెర నరేందర్‌ను నియమించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టె పద్మయ్య, వ్యవస్థాపక అధ్యక్షుడు కనకయ్య గురువారం తెలిపారు. మాదిగ జాతి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని నరేందర్ చెప్పారు.

ఎన్నికల ఖర్చును పక్కాగా లెక్కించాలి

వ్యయ పరిశీలకులు దిలీబన్, ధీరజ్‌సింగా

గిర్మాజీపేట, ఏప్రిల్ 18: పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసినప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు పక్కాగా లెక్కించాలని భారత ఎన్నికల కమిషన్ నియమించిన వ్యయ పరిశీలకులు ఏ దిలీబన్, ధీరజ్‌సింగా అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీఆర్వో శ్రీనివాస్‌తో కలిసి జిల్లా ఎన్నికల పర్యవేక్షణ నోడల్ అధికారులు, నియోజకవర్గాల సహాయ వ్యయ పరివేక్షకులు, అకౌంటింగ్ టీం సభ్యులతో కలిసి సమీక్షించారు. 15-వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గంలోని 99-స్టేషన్‌ఘన్‌పూర్, 100-పాలకుర్తి, 104-పరకాల, 105-వరంగల్‌పశ్చిమ, 106-వరంగల్ తూర్పు, 107-వర్ధన్నపేట, 108-భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో పోటీ చేసే రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ఖర్చు వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీం, వీఎస్‌టీ, వీవీటీలు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థుల ద్వారా నిర్వహించే ర్యాలీలు, సభలు, సమావేశాలు, రోడ్‌షోల అన్నింటినీ వీడియో సర్వేయలెన్స్ టీమ్ సభ్యులు రికార్డ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియోను పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీమ్ సభ్యులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఆ వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్‌లో తప్పకుండా నమోదు చేసి పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, వస్తువులను పంపిణీ చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో 21 చెక్‌పోస్టులు వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 21 ఎఫ్ఎస్‌టీ, 21 ఎస్ఎస్‌టీ, 11 వీఎస్‌టీ బృందాలు, 8 వీవీటీ మొత్తం 82 బృందాల ద్వారా తనిఖీలను ముమ్మరం చేశామన్నారు. సమీక్షలో జిల్లా నోడల్ అధికారులు రాంరెడ్డి, సంజీవరెడ్డి, పుష్పలత, ఆయూబ్ అలీ, జిల్లా ఎక్సైజ్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న అధికారులు

బహుమతులు అందజేస్తున్న ట్రైనీ కలెక్టర్, జిల్లా సంక్షేమాధికారి మధురిమ

ఓటు హక్కుపై మహిళలను చైతన్యం చేయాలి

- ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా ● ఉద్యోగినులకు ముగ్గుల పోటీ

హనుమకొండ, ఏప్రిల్ 18 : మహిళలు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా అన్నారు. గురువారం కలెక్టరేట్ ఎదుట ఓటు ప్రాధాన్యంపై ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య మనుగడకు ఓటు ప్రధాన ఆయుధమనారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, డీఆర్డీవో నాగపద్మజ, అదనపు డీఆర్డీవో శ్రీనివాస రావు, పౌర సంబంధాల శాఖ ఏడీ భానుప్రసాద్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ కల్యాణి, ఎఫ్ఆర్వో రవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ సంపదను కాపాడుకోవాలి

హనుమకొండ, ఏప్రిల్ 18 : వారసత్వ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని విశ్రాంత ఐఏఎస్ అధికారి బీవీ పాపారావు అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా గురువారం నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఆచారాలు, వారసత్వ దేవాలయాల సంరక్షణ, నిర్వహణ తదితర అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఇంటాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు, ప్రొఫెసర్లు ఎల్లా ప్రగడ, నీలకంఠ శాస్త్రి, తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, భద్రకాళి శేషు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రాముల సునీత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుమార్

కాశీబుగ్గ, ఏప్రిల్ 18: వరంగల్ 14వ డివిజన్ బాలాజీనగర్‌కు చెందిన పత్తి కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు నగరగారి ప్రీతంకి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

బక్కయ్య (ఫైల్)

సంగెం, ఏప్రిల్ 18 : పండుగ పూట మద్యం ఎందుకు తాగావని భార్య మందలించడంతో భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో గురువారం జరిగింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మొండ్రాయి గ్రామానికి చెందిన లక్క బక్కయ్య(65) మద్యానికి బానిసయ్యాడు. ఏ పని చేయకుండా భార్యతో నిత్యం గొడవ పడుతుండేవాడు. ఇదే క్రమంలో శ్రీరామ నవమి రోజు మద్యం తాగి ఇంటికి వచ్చాడు. పండుగ పూట ఎందుకు తాగి వచ్చావని భార్య మందలించింది. దీంతో మనస్తాపం చెందిన బక్కయ్య పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నరేశ్ తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

రాయపర్తి, ఏప్రిల్ 18: ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని ముస్లిహుద్దీన్ అహ్మద్ హైదరాబాదీ మేనేజింగ్ ట్రస్ట్ చైర్మన్ ముషాఉద్దీన్ అహ్మద్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని మసీద్-ఏ-నూర్‌లో మసీద్ సదర్‌సాహెబ్ మహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇస్లాం ధార్మిక సదస్సు-మసీదుల ఇమామ్‌సాబ్‌లకు ప్రజాస్వామ్యం-ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 1816

హనుమకొండ, ఏప్రిల్ 18 : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికలు-2024 సంబంధిత ఫిర్యాదుల కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్‌తో పాటు టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1816 ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోల్ ఫ్రీ నంబర్ 24 గంటలు పని చేస్తుందన్నారు.

HDFC బ్యాంక్ లిమిటెడ్
HDFC BANK We understand your world
శాఖ కార్యాలయం: డి.నం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్-500016. మొబైల్ : +91-9550038824

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద

దిగువ వారికి,

1. **కె.ఎన్. మూర్తి, కిరాణా మార్కెట్** ప్రాతినిధ్యం వహిస్తున్న దాని మేనేజింగ్ ప్రొప్రైటర్ నర్సింహ మూర్తి, తండ్రి హరి శంకర్, 12-8-306/11, హంటర్ రోడ్డు, వరంగల్, తెలంగాణ-506002
2. **నర్సింహ మూర్తి,** తండ్రి హరి శంకర్, కె.ఎన్.మూర్తి, కిరాణా మార్కెట్ యజమాని, 9-10-10, పిన్నవారి వీధి, గిర్మాజీపేట్, వరంగల్, తెలంగాణ-506002.
3. **కామిశెట్టి రాణి** భర్త నర్సింహ మూర్తి, 9-10-100, వరంగల్ సిటీ & అర్బన్ జిల్లా, గిర్మాజీపేట్, వరంగల్, దుర్గేశ్వర స్వామి గుడి, వరంగల్, తెలంగాణ-506002.
4. **కామిశెట్టి వెంకటేశ్వర్లు** తండ్రి హరి శంకర్, 9-10-100, వరంగల్ సిటీ & అర్బన్ జిల్లా, గిర్మాజీపేట్, వరంగల్, దుర్గేశ్వర స్వామి గుడి, వరంగల్, తెలంగాణ-506002.

డియర్ సర్/ మేడమ్,

HDFC బ్యాంక్ లిమిటెడ్‌చే మీకు మంజూరు చేసిన ప్రాపర్టీ **అకౌంట్ నం. 83728165** తేదీ: **19-03-2019**కి సంబంధించి లోన్ నిమిత్తం భవిష్యత్ వడ్డీతో **06-04-2024** నాటికి బ్యాంక్‌కు **రూ. 25,32,615/- (ఇరవై ఐదు లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే)**ల మొత్తం బకాయి ఉన్నది. మేము పలుసార్లు అభ్యర్థనలు చేసినప్పటికీ, మీ ఖాతాలో బకాయి మొత్తం నిమిత్తం మీరు ఎటువంటి మొత్తాన్ని చెల్లించలేదు, అది బ్యాంక్ బకాయిలు తిరిగి చెల్లింపుటలో మీరు విఫలమైన కారణంగా RBI మార్గదర్శకాల ప్రకారం **06-12-2023**న **NPA ఖాతా**గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్‌లోని నిబంధనలకు అనుగుణంగా **HDFC బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి తన అధికారాలు వినియోగించుకుంటూ నోటీసు తేదీ నుండి 60 రోజుల‌లోగా భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో సదరు రుణ మొత్తం **రూ. 25,32,615/- (ఇరవై ఐదు లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే)**ను చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ పైన తెలిపిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద **06-04-2024** తేదీ గల నోటీసును జారీచేసారు. విఫలమైనచో దిగువ షెడ్యూల్ ఆస్తిపై బ్యాంక్ పేరున మీరు కల్పించిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో సహా పై చట్టంలో సెక్షన్ 13(4) క్రింద వివరించిన అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది.

(స్థిరాస్తి షెడ్యూలు) ఆస్తి షెడ్యూలు: తెలంగాణ-506002, వరంగల్ జిల్లా, గిర్మాజీపేట వద్ద గల 143.66 చదరపు గజాల విస్తీర్ణపు ఇంటి నం. 9-10-100 (కొత్త), 9/636/1, (9-10-86/1) (పాత) యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ రూపంలో తనఖా మరియు **సరిహద్దులు:** తూర్పు: రోడ్డు, పశ్చిమం: పి. శంకర్ లింగం ఇల్లు, ఉత్తరం: ఖాళీ దారి, దక్షిణం: పి. శంకర్ లింగం ఇల్లు.
మీరు వాస్తవంగా నివసిస్తున్న/వ్యాపారం నిర్వహిస్తున్న/స్వప్రయోజన పనులు నిర్వహించే చిరునామాలో మీకు పంపిన **06-04-2024** తేదీగల నోటీసు ''అందజేయబడి/అందజేయబడకుండా'' వాపసు వచ్చినందున ఈ నోటీసు ప్రచురించుట మాకు తప్పనిసరి అయినది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీరు ఇందుమూలంగా కోరబడుచున్నారు. విఫలమైనచో పై చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. పై చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా మీరు బదిలీచేయరాదని కూడా మీకు తెలియజేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్ సం/-
తేదీ: 19-04-2024 అధీకృత అధికారి, HDFC బ్యాంక్ లిమిటెడ్

HDFC బ్యాంక్ లిమిటెడ్
HDFC BANK We understand your world
శాఖ కార్యాలయం: డి.నం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్-500016. మొబైల్ : +91-9550038824

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద

దిగువ వారికి,

1. **PSR ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని మేనేజింగ్ ప్రొప్రయిటర్ పుప్పాల విజయ** భర్త పుప్పాల శ్రీనివాస్, ఇం.నం. 2-10-583, ఓల్డ్ DIG బిల్డింగ్, జ్యోతి నగర్, కరీంనగర్, తెలంగాణ-505001.
2. **పుప్పాల విజయ** భర్త పుప్పాల శ్రీనివాస్, ఇం.నం. 2-10-583, ఓల్డ్ DIG బిల్డింగ్, జ్యోతి నగర్, కరీంనగర్, తెలంగాణ-505001.
3. **పుప్పాల శ్రీనివాస్** తండ్రి పుప్పాల సమ్మయ్య, ఇం.నం. 2-10-583, ఓల్డ్ DIG బిల్డింగ్, జ్యోతి నగర్, కరీంనగర్, తెలంగాణ-505001.

డియర్ సర్/ మేడమ్,

HDFC బ్యాంక్ లిమిటెడ్‌చే మీకు మంజూరు చేసిన ప్రాపర్టీ అకౌంట్ నం. **86191599** తేదీ: **05-02-2022**కి సంబంధించి లోన్ నిమిత్తం భవిష్యత్ వడ్డీతో **03-04-2024** నాటికి బ్యాంక్‌కు **రూ. 30,55,606/- (ముప్పై లక్షల యాభై ఐదు వేల ఆరు వందల ఆరు రూపాయలు మాత్రమే)**ల మొత్తం బకాయి ఉన్నది. మేము పలుసార్లు అభ్యర్థనలు చేసినప్పటికీ, మీ ఖాతాలో బకాయి మొత్తం నిమిత్తం మీరు ఎటువంటి మొత్తాన్ని చెల్లించలేదు, అది బ్యాంక్ బకాయిలు తిరిగి చెల్లింపుటలో మీరు విఫలమైన కారణంగా RBI మార్గదర్శకాల ప్రకారం **10-01-2024**న **NPA ఖాతా**గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్‌లోని నిబంధనలకు అనుగుణంగా **HDFC బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి తన అధికారాలు వినియోగించుకుంటూ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో సదరు రుణ మొత్తం **రూ. 30,55,606/- (ముప్పై లక్షల యాభై ఐదు వేల ఆరు వందల ఆరు రూపాయలు మాత్రమే)**ను చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ పైన తెలిపిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద **06-04-2024** తేదీ గల నోటీసును జారీచేసారు. విఫలమైనచో దిగువ షెడ్యూల్ ఆస్తిపై బ్యాంక్ పేరున మీరు కల్పించిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో సహా పై చట్టంలో సెక్షన్ 13(4) క్రింద వివరించిన అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది.

(స్థిరాస్తి షెడ్యూలు) ఆస్తి షెడ్యూలు: 1) వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, హసన్‌పర్తి మండలం, భీమారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నం.లు 107P, 108P, 111P, 112P, 113P, 118P, 119, 129, 131, 132, 133, 134 & 135లో ''బస్వారెడ్డి టౌన్‌షిప్'' (KUDA వరంగల్ ఆమోదిత లే ఔట్ LP No. 5/93)లోని ప్లాట్ నం. 44/Aలో 167.22 చ.మీటర్లకు సమానమైన 200.00 చ.గజాల విస్తీర్ణంలో 1213.00 చ.అడుగుల ప్లింత్ ఏరియా ద్వారా కవర్ చేయబడిన GWMC ఇం.నం. 55-4-406/1/A/6 కలిగిన RCC రూఫ్ స్ట్రక్చర్ ఇల్లు మరియు ఖాళీ స్థలం యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ రూపంలో తనఖా మరియు **సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం. 45/A, పశ్చిమం: ప్లాట్ నం.44లోని ఇం.నం. 55-4-406/1/A/5, ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: 33'-0'' వెడల్పు రోడ్డు.
మీరు వాస్తవంగా నివసిస్తున్న/వ్యాపారం నిర్వహిస్తున్న/స్వప్రయోజన పనులు నిర్వహించే చిరునామాలో మీకు పంపిన **06-04-2024** తేదీగల నోటీసు ''అందజేయబడి/అందజేయబడకుండా'' వాపసు వచ్చినందున ఈ నోటీసు ప్రచురించుట మాకు తప్పనిసరి అయినది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీరు ఇందుమూలంగా కోరబడుచున్నారు. విఫలమైనచో పై చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. పై చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా మీరు బదిలీచేయరాదని కూడా మీకు తెలియజేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్ సం/-
తేదీ: 19-04-2024 అధీకృత అధికారి, HDFC బ్యాంక్ లిమిటెడ్

HDFC బ్యాంక్ లిమిటెడ్
HDFC BANK We understand your world
శాఖ కార్యాలయం: డి.నం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్-500016. మొబైల్ : +91-9550038824

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద

దిగువ వారికి,

1. **కిరణ్ టైర్ వర్క్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న దాని మేనేజింగ్ ప్రొప్రైటర్ సూరయ్య సోమరతి తండ్రి బుచ్చయ్య సోమర్తి,** C-28, కిరణ్ టైర్ వర్క్స్, ఇండస్ట్రియల్ ఏరియా, వరంగల్, తెలంగాణ- 506002.
2. **సూరయ్య సోమరతి** తండ్రి బుచ్చయ్య సోమర్తి, కిరణ్ టైర్ వర్క్స్ ప్రొప్రైటర్, C-28, కాకతీయ ఆటో నగర్, వరంగల్, ఇండస్ట్రియల్ ఏరియా, Mycho వర్క్ షాప్ దగ్గర, వరంగల్, తెలంగాణ -506002.
3. **స్వరూప సోమరతి** భర్త సూరయ్య సోమరతి, 11-25-120, కొత్తవాడ, బ్యాంక్ కాలనీ, వరంగల్, తెలంగాణ-506002
4. **సతీష్ సోమరతి** తండ్రి సూరయ్య సోమరతి, 11-25-120, కొత్తవాడ, బ్యాంక్ కాలనీ, వరంగల్, తెలంగాణ-506002

డియర్ సర్/ మేడమ్,

HDFC బ్యాంక్ లిమిటెడ్‌చే మీకు మంజూరు చేసిన ప్రాపర్టీ అకౌంట్ నం. **84714110** తేదీ: **02-07-2018**కి సంబంధించి లోన్ నిమిత్తం భవిష్యత్ వడ్డీతో **04-04-2024** నాటికి బ్యాంక్‌కు **రూ. 21,83,856/- (ఇరవై ఒక్క లక్షల ఎనభై మూడు వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే)**ల మొత్తం బకాయి ఉన్నది. మేము పలుసార్లు అభ్యర్థనలు చేసినప్పటికీ, మీ ఖాతాలో బకాయి మొత్తం నిమిత్తం మీరు ఎటువంటి మొత్తాన్ని చెల్లించలేదు, అది బ్యాంక్ బకాయిలు తిరిగి చెల్లింపుటలో మీరు విఫలమైన కారణంగా RBI మార్గదర్శకాల ప్రకారం **06-03-2024**న **NPA ఖాతా**గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్‌లోని నిబంధనలకు అనుగుణంగా **HDFC బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి తన అధికారాలు వినియోగించుకుంటూ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలతో సదరు రుణ మొత్తం **21,83,856/- (ఇరవై ఒక్క లక్షల ఎనభై మూడు వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే)**ను చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ పైన తెలిపిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 06-04-2024 తేదీ గల నోటీసును జారీచేసారు. విఫలమైనచో దిగువ షెడ్యూల్ ఆస్తిపై బ్యాంక్ పేరున మీరు కల్పించిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో సహా పై చట్టంలో సెక్షన్ 13(4) క్రింద వివరించిన అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది.

(స్థిరాస్తి షెడ్యూలు) ఆస్తి షెడ్యూలు: M/s. కిరణ్ టైర్ వర్క్స్, ప్రొప్రైటర్ శ్రీ సోమరతి సూరయ్య, వరంగల్ అర్బన్ పేరున ఉన్న, భూమి 174.74 చ. మీటర్లకు సమానమైన 209-00 చదరపు గజాల విస్తీర్ణపు, కాకతీయ ఆటోనగర్, వరంగల్ వద్ద గల నం. 11-28-117 (ప్లాట్ నం.C-28లో) గల ఇంటి ఆస్తి యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ రూపంలో తనఖా మరియు **సరిహద్దులు:** తూర్పు: ప్లాట్ నం.C-29, పశ్చిమం: ప్లాట్ నం.C-27, ఉత్తరం: ప్లాట్ నం. B-23s, దక్షిణం: ప్రస్తుతమున్న 10.00 మీ.రోడ్డు.
మీరు వాస్తవంగా నివసిస్తున్న/వ్యాపారం నిర్వహిస్తున్న/స్వప్రయోజన పనులు నిర్వహించే చిరునామాలో మీకు పంపిన **06-04-2024** తేదీగల నోటీసు ''అందజేయబడి/అందజేయబడకుండా'' వాపసు వచ్చినందున ఈ నోటీసు ప్రచురించుట మాకు తప్పనిసరి అయినది. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీరు ఇందుమూలంగా కోరబడుచున్నారు. విఫలమైనచో పై చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. పై చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా మీరు బదిలీచేయరాదని కూడా మీకు తెలియజేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్ సం/-
తేదీ: 19-04-2024 అధీకృత అధికారి, HDFC బ్యాంక్ లిమిటెడ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MUTHOJU VENKATAGIRI** (New Name), previously called **MUTHOJI VENKATAGIRI** (Old Name), and residing at H.No. 2-11-400, Vidyaranyapuri, Hanamkonda, Hanumakonda Dist.- 506009, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME
★I, **FARHANA, W/o. MOHAMMED IMRAN,** R/o. H.No. 11-23-1253, L.B. Nagar, Warangal, Telangan State-506002, India. have Change my Name to **SAYYAD SONI** and solemnly declare.
NTW-00

లోన్స్
★SBH లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త, ఎటువంటి సమస్యలున్న Solve చేసి లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్ : 9493910808.
NTW-323304

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565